విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 20 సెప్టెంబరు, 2025 4 పేజీలు

ప్రజలను కాపాడటమే

జిల్లా యంత్రాంగం ప్రథమ కర్తవ్యం

కలెక్టర్ హిమాన్షు శుక్లా

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను కాపాడటమే జిల్లా యంత్రాంగం ప్రథమ కర్తవ్యం కావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ విపత్తుల సమయాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సురక్షితంగా కాపాడేందుకు ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. ఆహారం, మందులు, తాగునీరు, దుప్పట్లు మొదలైన కనీస సౌకర్యాలు సమకూర్చే వ్యాపారుల జాబితాను, చెట్లను, విద్యుత్ లైన్లను తొలగించేందుకు జేసీబీ నిర్వాహకుల జాబితా, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రైవేటు పాఠశాలల బస్సుల వివరాలు, వైద్యసేవలు అందించేందుకు అందుబాటులో వున్న ఆసుపత్రుల సమాచారం మొదలైన అన్ని వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రోప్ లు, అగ్నిమాపక పరికరాలు మొదలైన అత్యవసర సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంగన్‌వాడీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ కట్టడాలు దృఢంగా వున్నాయా, లేవో ముందుగానే అంచనా వేసి, ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో అప్రమత్తంగా వుంటూ ఏ ఒక్కరికి నష్టం కలగకుండా చూడటమే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ పేర్కొన్నారు. కమిటీలోని అధికారులందరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్వో విజయ్‌కుమార్, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు పావని, వంశీకృష్ణ, పశుసంవర్థక, మత్స్యశాఖ జేడీలు రమేష్‌నాయక్, శాంతి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, డిటిసి చందర్, ఎలక్ట్రికల్ ఎస్ఈ విజయన్, సోమశిల ఎస్ఈ వెంకట రమణారెడ్డి, అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని లే-అవుట్లను తొలగిస్తాం : నుడా చైర్మన్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అనుమతులు తీసుకోకపోతే భవిష్యత్తులో లేవుట్స్ కూల్చడం ఖాయంఅని నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి అన్నారు. అనుమతులు లేని లేవుట్స్ లో ఎవరూ ప్లాట్స్ కొని మోసపోవద్దన్నారు. భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్నా అనుమతులు ఇవ్వబోమన్నారు. నుడా

2లో

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్

బకాయిలను వెంటనే విడుదల చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో విఆర్సి సెంటర్ నందుశుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఏ రంగం ప్రజలు కూడా సంతోషంగా లేదన్నారు. విద్యారంగానికి నిధులు కేటాయించకుండా పూర్తిగా నాశనం చేసిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ చేస్తూ రాష్ట్రాన్ని అమ్మకానికి పెట్టేసిందన్నారు. ప్రభుత్వ విద్యను పేద విద్యార్థులకు అందనీకుండా విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి తీసుకొని వెళ్తుంది. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు దాదాపు 6400 కోట్ల రూపాయలను విడుదల చెయ్యకుండా లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదవనివ్వకుండా అడ్డుకట్ట వేసింది. ఉన్నత చదువులు చదువుకునేందుకు సర్టిఫికెట్లు కావాలని కళాశాలలకు వెళ్లి విద్యార్థులు అడిగితే ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యం వారు కరకండిగా చెబుతూ విద్యార్థులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. నేటికీ చాలామంది పేద విద్యార్థులు స్విగ్గి,జొమాటో, రాపిడో వంటి సంస్థల్లో కార్మికులుగా చేరి కళాశాల ఫీజులు చెల్లిస్తున్నారు. అదే అదే పద్ధతిలో జీవో నెంబర్ 77ను రద్దు చేస్తానని

2లో

ప్రతిఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి పట్ల

అవగాహన కలిగి వుండాలి

విశాలాంధ్ర-కందుకూరు : ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రెవెన్షన్ కంట్రోలు యూనిట్ సహకారంతో మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో కందుకూరు నాగార్జున జూనియర్ కాలేజి లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ రమేష్ బాబు ఓ ఆర్ డబ్ల్యు. లావణ్య మాట్లాడుతూ హెచ్ ఐ. ఎయిడ్స్ మరియు యువత మత్తు పదార్థాల వినియోగం వలన యువత భవిష్యత్తు మీద ప్రభావం ఉంటుందని వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. 2017ఎయిడ్స్ చట్టం గురించి హెల్ప్ లైన్ నెంబర్ 1097 ఉపయోగించి హెచ్ ఐ వి గురించినా సమాచారం తెలుసుకోవచ్చునని, హెచ్.ఐవి. నాలుగు విధాలుగా వస్తుంది అని, సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, సురక్షితం కానీ సూదులు సిరంజులు, పరీక్షించ

2

మెడికల్ కాలేజీలపై వైసీపీ

పోరాటం చేయడం హాస్యాస్పదం

కిరణ్ కుమార్ రెడ్డి, ఏపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్లు అమ్మే జీఓ 108 ను అనాడు తెచ్చింది వైసీపీ కాదా ?50 శాతం సీట్లు అమ్మాలని చూసింది వైసీపీ కాదా?జగన్ సీట్లు అమ్మాలని చూస్తేనేడు చంద్రబాబు ఏకంగా కాలేజీలను అమ్మేశాడుప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎన్ ఆర్ ఐ కోటా అని, మ్యానేజ్మెంట్ కోటా అని సీట్లు అమ్మడం దేశంలో ఎక్కడ లేదు. ప్రైవేట్ కాలేజీల ప్రైవేటీకరణ వెంటనే వెనక్కి తీసుకోవాలి. జీఓ108 ను రద్దు చేయాలిఅని నెల్లూరు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఏపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరులోని ఇందిరాభాదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు రోడ్డు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు 5 కాదు 30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య జరిగిన రోడ్డు ప్రమాద మృతులకు కాంగ్రెస్ పార్టీ సంతాపం వ్యక్తం చేస్తుంది.ఇవి పూర్తిగా ప్రభుత్వ హత్యలు రవాణాశాఖ నిర్లక్ష్యం వల్లే 7 గురు

2లో

సర్పంచ్‌లపై నిందలు వద్దు: కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని జిల్లా పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి, వారిపై జరుగుతున్న వేధింపులు, ప్రోటోకాల్ ఉల్లంఘన, వివిధ అంశాలపై జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్పంచులకు జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన షోకాజులకు వివరణ అడిగిన కాకాణి కరెంట్ బిల్లులు చెల్లించినా,చెల్లించిన మొత్తం నిధులు దుర్వినియోగం అయ్యాయని రాయడానికి మీకు మనసు ఎలా వచ్చిందని నిలదీసిన కాకాణి.మా పార్టీ

2

ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవతో

అభివృద్ధి కార్యక్రమాలు మొదలు

విశాలాంధ్ర:-మనుబోలు : సర్వేపల్లి ఎమ్మెల్యేగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో

2

అనుమతులు లేని లే-అవుట్లను తొలగిస్తాం

(మొదటి పేజి తరువాయి) అనుమతులు లేని లేఅవుట్‌లను త్వరలోనే కూల్చివేస్తామని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్‌ని అందుబాటులోకి తీసుకొచ్చినా చాలామంది ఆ స్కీం ని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నుడా పరిధిలో 437 లేవుట్స్ ఉంటే కేవలం 23 లేవుట్స్ కి మాత్రం దరఖాస్తులు వచ్చాయన్నారు. కొందరు ఎంపీడీవోలు పంచాయతీ అధికారులు లేఅవుట్ ఓనర్లతో కుమ్మక్కయ్యారని కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా వింజమూరు, వరికుంటపాడులో లేవుట్స్ వేస్తున్నారని అన్నారు. వింజమూరులో అనుమతి లేకుండా వేసిన లేఔట్ కు కరెంటు సప్లై ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. లేఅవుట్ ఓనర్స్ అనుమతులు తీసుకోకుండా డ్రామాలు చేస్తున్నారని.. అక్రమార్జనకు అలవాటు పడ్డారని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న నుడా అధికారులకు సైతం పంచాయతీ కార్యదర్శులు సహకరించడం లేదని మండిపడ్డారు. అక్టోబర్ 23 లోపుఎల్ ఆర్ ఎస్ కి దరఖాస్తు చెయ్యకపోతే... ఒక్కో లేవుట్ ని ధ్వంసం చేసుకుంటూ పోతామని హెచ్చరించారు. ధ్వంసం అయిన తర్వాత ఎల్‌ఆర్‌ఎస్ కు అప్లై చేసినా ప్రయోజనం ఉండదని.. అనుమతులు ఇవ్వమని స్పష్టం చేశారు. ఆయా నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు సైతం ఎల్ ఆర్ ఎస్ ను ఉపయోగించుకోవాలని.. లేఅవుట్ ఓనర్స్ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ముడా అధికారుల మంచితనాన్ని అసమర్థతగా తీసుకుంటున్నారని.. తామెంటో చూపిస్తామన్నారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదని లే అవుట్ ఓనర్స్, కొందరు అధికారులు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. అనుమతులు లేని లేఅవుట్ ని ధ్వంసం చేసే అధికారం నుడాకి ఉంటుందని స్పష్టం చేశారు. అనుమతులు తీసుకొని లేఅవుట్ ఓనర్స్ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని కోటంరెడ్డి హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ఆలంపాటి పెన్సిల్ రెడ్డి, పీవో హిమబిందు, ఖలేషా, అపియో కుముధుని, చంద్ర, సుష్మాంజలి నుడా అధికారులు పాల్గొన్నారు.

బకాయిలను వెంటనే విడుదల చేయాలి: ఏఐఎస్ఎఫ్

(మొదటి పేజి తరువాయి) చెప్పినా విద్యాశాఖ మంత్రి నేటికీ ఆ అంశంపై మాట్లాడక పోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన తెలిపారు అదేవిధంగా పిపిపి విధానంతో రాష్ట్రంలో ఉన్న నూతన 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటు వారికి కట్ట బెడుతూ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పి పి పి నిర్ణయంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు మెడికల్ విద్యకు దూరం అయ్యే పరిస్థితి ఉంది. ఇలాంటి విద్యా వ్యతిరేక విధానాలు తీసుకొని వస్తే ఏఐఎస్ఎఫ్‌గా చూస్తూ ఊరుకోమని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగ సమస్యల గురించి చర్చలు జరపాలని లేనిపక్షంలో ఛలో అసెంబ్లీకి పిలిపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు నగర కార్యదర్శి శివమ్ వర్మ, ఏఐఎస్ఎఫ్ నాయకులు యస్దాని, సోహెల్,సాయి,కోటి, సుధీర్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కలిగి వుండాలి

(మొదటి పేజి తరువాయి) బడనీ రక్తం , హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకు వస్తుందని చెప్పారు. హెచ్ ఐ వి అంటూ వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని, ప్రతి ఒక్కరు దీని పై అవగాహన కలిగి ఉండాలి , ఏ ఆర్ టి మందులు వాడటం వల్ల తమ జీవిత కాలాని పెంచుకోవచ్చని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఓ ఆర్ డబ్ల్యు లావణ్య, ఏ ఎన్ ఎం సుజాత మరియు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మరియు సిబ్బంది విద్యార్థి, విద్యార్థులు , పాల్గొనడం జరిగింది.

పోరాటం చేయడం హాస్యాస్పదం

(మొదటి పేజి తరువాయి) చనిపోయారు.మైనింగ్ శాఖ పర్యావేక్షణ పూర్తిగా లోపించింది పరిహారం 5 లక్షలు సరిపోదు.30 లక్షలు ఇవ్వాలి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిఈ దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికి లేదుఅధికారం కోసం మోడీ ఓటు చోరీ చేశాడుపక్కా ఆధారాలతో రాహుల్ గాంధీ ఓట్ చోరీ నీ బయట పెట్టాడు. ఉద్దేశ్య పూర్వకంగా నే ఓట్ చోరీ జరిగింది.ఈసీఐ వెబ్ సైట్ ను హైజాక్ చేసి మరి ఒక ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా ఓట్లు తొలగించారుపథకం ప్రకారమే ఓట్లు డిలీట్ చేశారు- తొలగించబడిన ఓటర్లు కేసు పెడితే ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వలేదు.కర్ణాటక సీఐడి 18 సార్లు ఎన్నికల సంఘానికి లేఖ రాసిందిఏ నంబర్ తో లాగిన్ అయ్యారో సమాచారం ఇవ్వాలని సీఐడి అడిగింది.కర్ణాటక ఎన్నికల సంఘం ఇంతవరకు స్పందన లేదు- కాంగ్రెస్ ఓటు మెజారిటీ ఉన్న బూతుల్లోనే ఓట్లు తొలగించారుసీఈ సీ నియామక వ్యవస్థనే పూర్తిగా మార్చారుబీజేపీ అభ్యర్థిని నియమించుకునేలా రాజ్యాంగాన్ని మార్చారు. సుప్రీం కోర్ట్ ఆదేశాలను తుంగలో తొక్కారుఓట్ చోరీపై నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాంసంతకాల సేకరణ ను విజయవంతం చేస్తాం.వైసీపీ మెడికల్ కాలేజీల గురించి ఉద్యమం చేయడం హాస్యాస్పదంప్రైవేటీకరణ అనేది చంద్రబాబు కి కొత్తకాదు. 2014 లోనే చిత్తూరు లో అపోలో ఆసుపత్రి పెడితేజిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వారికి రాసి ఇచ్చాడుజగన్ హయంలో కనీసం ఈ నిర్ణయాన్ని పరిశీలించలేదురాష్ట్రంలో కేంద్రం స్పాన్సర్ స్కీమ్ కింద 3 కాలేజీలు ఉన్నాయిమిగతా కాలేజీలు స్టేట్ బడ్జెట్ లో నిర్మాణంలో ఉన్నవేమెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ కాంగ్రెస్ వ్యతిరేకంకాకపోతే వైఎస్ జగన్ ఒక విషయంలో సూటిగా సమాధానం చెప్పాలి. జగన్ ది కాలేజీలపై మొసలి కన్నీరు- ఇప్పుడు ఉద్యమం చేయాలి అనుకుంటే మీరు ఇచ్చిన జీవో రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్లు అమ్మడం దేశంలో ఎక్కడ లేదుతెలంగాణ రాష్ట్రాన్ని చంద్రబాబు ఆదర్శంగా తీసుకోవాలిఅక్కడ 25 కాలేజీల్లో సీట్లు మొత్తం ఫ్రీ సీట్లు.ఇక్కడేమో ప్రారంభం అయిన 5 మెడికల్ కాలేజీల్లో సీట్లు అమ్ముతున్నాంఈ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాల- జీవో నెంబర్ 108 ను వెంటనే రద్దు చేయాలిరాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి బీజేపీ ఎమ్మెల్యే కాలేజీలకు అవసరం అయిన 8 వేల కోట్లు కేంద్రం నుంచి తేలేరా ?ప్రజారోగ్యం మీద చిత్తశుద్ధి ఇదేనా ?అని కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

అంగన్వాడి కేంద్రం అందించే సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాపూరు: అంగన్వాడి సేంటర్ నుండి అందించె సేవలు, పౌష్టికాహార లాభోక్తులుసరిగా సద్వినియోగం చెసుకోవాని వేపి నాపి సేక్టార్ అంగన్వాడి సూపర్ వైజర్ సౌజన్య తెలిపారు.పోషణ్ మాసోత్సవాలలో బాగంగా మండలం లోని వెపినాపి సేక్టర్ పరిధి లోని వీరాయ పాళేం లోని అంగ న్వాడికేంద్రంలో సిడి పిఓ సునంద పర్యవేక్షణలో సూపర్ వైజర్ సౌజ న్య అద్వార్యాన 8వ రాష్ట్రీయ పోషణ మహకార్యక్రమంలో తల్లు లకు,బాలింతలకు గర్భవతులకు అవగాహన కల్పించారు.

సర్పంచ్‌లపై నిందలు వద్దు: కాకాణి

(మొదటి పేజి తరువాయి)మేమే రాజీనామాలు చేస్తామని పేర్కొన్న కాకాణి.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సర్పంచులు అని కూడా చూడకుండా, దారుణమైన నిందలు వేస్తున్నారు.సర్పంచులకు కనీసం మర్యాద ఇవ్వకుండా, ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతూ, ఫిర్యాదులు చేస్తున్నా, జిల్లా అధికారులు మౌనవ్రతం పాటించడం సరికాదన్న కాకాణిమీడియా సమక్షంలోనే సర్పంచులు నిబంధనల మేర ఖర్చు చేసిన వాటికి కూడా, నిధుల దుర్వినియోగం కింద, అభ్యంతర ఖర్చుల కింద ఎలా రాశారని అడగడంతో, సమాధానం చెప్పలేక మిన్నకుండిపోయిన అధికారులు అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సర్పంచులు, స్థానిక సంస్థల ప్రతినిధులపై కక్ష సాధింపులుప్రారంభమయ్యాయి. జిల్లాలో సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధుల స్థానాలను 95 శాతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రజల మద్దతుతో గెలిచిన స్థానిక ప్రజాప్రతినిధులను తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకోవాలని కూటమి నేతలు బాహాటంగా వేధింపులకు పాల్పడుతున్నారు.గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకోకపోతే చెక్ పవర్ రద్దు చేయడం, తొలగిస్తామని సర్పంచ్ లను, స్థానిక ప్రజాప్రతినిధులను రకరకాల భయాందోళనలకు గురిచేస్తున్నారు.స్థానిక సంస్థలలో ఎక్కువ శాతం మహిళలు ప్రాతినిధ్యం వహిస్తూ, అవమాన పాలవుతున్నారు.బిల్లులు రాకపోయిన సొంత ఖర్చులతో పనులు చేస్తూ, చాలా మంది సర్పంచ్ లు అప్పులపాలవుతున్నారు. చదువుకున్న మహిళలు గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరితే, పొదలకూరు సర్పంచ్ గా ఎస్టీ మహిళ సర్పంచ్‌గా పోటీ చేసేందుకు ముందుకు వచ్చింది.ఎన్నో ఆశయాలతో గ్రామ అభివృద్ధి చేయాలని వచ్చిన చదువుకున్న సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయడం దౌర్భాగ్యం.గతంలో పొదలకూరు సర్పంచ్ గా పనిచేసిన ఎస్సి మహిళను సైతం పార్టీ మారలేదని చెక్ పవర్ రద్దు చేశారు.టిడిపి కండువా కప్పుకోకపోతే, చేసిన పనులకు బిల్లులు రావు, ఆస్తులు అమ్ముకొని గ్రామ అవసరాలు తీరుస్తున్న సర్పంచ్లపై అవినీతి పరులుగా ముద్ర వేయడం దారుణం. కూటమి నేతల అధికార భయంతో అధికారులకు నిజాయితీగా విచారణ చేసే ధైర్యం లేదు.అధికార పార్టీ నేతలకు అధికారులు కొమ్ము కాస్తున్నారు. కూటమి నేతల మాటలకు తలొగ్గి, విచారణ పూర్తి కాకమునుపే, షోకాజ్ నోటీసులో చెప్పిన సమయం గడవకముందే, ఆఘమేఘాలపై చెక్ పవర్ రద్దు చేయవలసిన అవసరం అధికారులకు ఏముంది కూటమి నేతలు తమ మాట వినని అధికారులపై కూడా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన అధికారులను సైతం ఇబ్బందులకు గురిచేస్తూ, వాళ్ళ చెప్పిందల్లా చేసే అధికారులను ఎంపిక చేసుకుంటున్నారు. వీఐపీలు వస్తే ప్రోటోకాల్ పాటించాలని పెద్దల మెప్పు కోసం సర్పంచ్ లను పనులు చేయమన్న అధికారులు నేడు సర్పంచ్ లు ప్రొసీజర్ ఫాలో కావడం లేదని మాట్లాడటం హాస్యాస్పదం. సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులపై జరుగుతున్న వేధింపులపై న్యాయ పోరాటం చేస్తాం. గతంలో సర్పంచ్ ను తొలిగించారని హైకోర్టును ఆశ్రయిస్తే, హై కోర్టు. ఆదేశాలను చూసి జిల్లా కలెక్టర్ రాజీనామా చేసేంతవరకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది .వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఏనాడు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులపై కక్ష సాధింపులకు పాల్పడ లేదు.శాసనసభ్యులు చీప్‌గా ఉంటే, పాలన ఎంత చీప్ గా ఉంటుందో సర్వేపల్లి నియోజకవర్గంలో చూస్తే అర్థమవుతుంది. తమ ప్రమేయం లేకపోయినా సరే, సర్పంచ్ లపై, ప్రజా ప్రతినిధులపై కేసులు నమోదు చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులను తొలగించాలనే ఉద్దేశ్యంతో అవినీతిపరులుగా నిందలు మోపదం మనసును కలచివేస్తుంది. అధికారుల తీరు మారక పోతే, జిలాల్లోని సర్పంచ్ లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా అధికారుల పక్షపాత వైఖరిని నిరసిస్తూ, పోరాటం చేస్తాం అని కాకాణి హెచ్చరించారు.

అభివృద్ధి కార్యక్రమాలు మొదలు

(మొదటి పేజి తరువాయి)గెలుపొందిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి చొరవ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మనుబోలు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు ముఖ్యంగా కట్టువపల్లి రోడ్డు అదేవిధంగా పీడూరు, ఎల్లం పురం ,బిటి రోడ్డు వాటర్ ట్యాంకుల నిర్మాణం నిరుపేదలకు సంక్షేమ పథకాలు అమలు నూతన పింఛన్ల పంపిణీ తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అదేవిధంగా నిరుపేదలకు పక్కా గృహాల నిర్మాణం మండల కేంద్రాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు మనుబోలు మండల అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు సాగుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటి అమలు చేస్తూ సర్వేపల్లి లో శభాష్ ఎమ్మెల్యే అంటూ పలువురు ప్రశంసిస్తున్నారు. గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేస్తున్నారు. మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ వసతి గృహాన్ని పూర్తిచేసి త్వరలో ప్రారంభానికి సిద్ధం చేశారు. శిథిలావస్థకు చేరుకున్న హాస్టల్ వసతి గృహాన్ని పునర్ నిర్మించేందుకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. త్వరలో పనులు కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మండల వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం రోజులకే ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత ఎమ్మెల్యే సోమిరెడ్డి కు దక్కుతుంది. ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డిను నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రశంసిస్తున్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

(CIN: L05005AP1990PLC011276)

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి.గూడూరు మండలం,నెల్లూరు జిల్లా, ఏపి-524002,

ఇ-మెయిల్ ఐడి: cs@sharatindustries.com, వెబ్‌సైట్ :www.sharatindustries.com, మొబైల్ నం: 88976 28787

వాటాదారుల సావధానత కొరకు నోటీసు

1. భౌతిక వాటాల బదిలీ అభ్యర్థనను తిరిగి దాఖలు చేయదానికి ప్రత్యేక విండో

02 జూలై 2025 నాటి SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97 ప్రకారం, భౌతిక వాటా ధృవపత్రాల బదిలీ అభ్యర్థనను తిరిగి దాఖలు చేయడానికి **07 జూలై 2025** నుండి **06 జనవరి 2026** వరకు **6** నెలల **(ఆరు)** కాలానికి ప్రత్యేక విండో తెరవబడిందని వాటాదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఈ సౌకర్యం ప్రత్యేకంగా **01 ఏప్రిల్ 2019**కి ముందు దాఖలు చేయబడిన బదిలీ ఒప్పందానికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇవి పత్రాలలో లోపాల కారణంగా లేదా ఇతరత్రా కారణాల వల్ల తిరస్కరించబడినవై, తిరిగి పంపింనవై లేదా హాజరు కానివై ఉండాలి.

బదిలీ కోసం తిరిగి దాఖలు చేయబడిన వాటాలు డీమ్యాట్ మోడ్‌లో మాత్రమే ఉంటాయి. కంపెనీ వాటా బదిలీ ఏజెంట్‌కు అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా వాటాదారులు ఈ అవకాశాన్ని పొందవచ్చు.

ఈ సర్క్యులర్ కాపీ కంపెనీ వెబ్‌సైట్ **www.sharatindustries.com** లో అందుబాటులో ఉంది:

2. కైవైసీ మరియు ఇతర సంబంధిత నవీకరణలు మరియు ఐఈపీఎఫ్‌కి చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్‌లను బదిలీ చేయకుండా నిరోధించడానికి వాటాదారుల కోసం 100 రోజుల ప్రచారం "సాక్షం నివేశక్"

ది ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఈపీఎఫ్ఏ), కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ **జూలై 16, 2025** నాటి తన లేఖ ద్వారా "సాక్షం నివేశక్" అనే పేరుతో 100 రోజుల ప్రచారాన్ని **జూలై 28, 2025** న ప్రారంభించింది. ఇది **నవంబర్ 06, 2025** వరకు జరుగుతుంది.

వాటాదారులు చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్‌ను క్లెయిమ్ చేయమని ప్రోత్సహించడానికి మరియు కంపెనీ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్&టీఏ)తో కేవైసీ వివరాలను [బ్యాంక్ ఖాతా మాండేట్, పాన్, నామినీ రిజిస్ట్రేషన్, సంప్రదింపు సమాచారం (ఇ-మెయిల్, మొబైల్ నంబర్, చిరునామా)] నవీకరించడానికి ఐఈపీఎఫ్ఏ ఈ ప్రచారాన్ని ప్రారంభించింది,

కంపెనీ వద్ద ఉన్న డివిడెండ్ మొత్తాలను క్లెయిమ్ చేయని కంపెనీ వాటాదారులు లేదా అప్‌డేట్ చేయని/అసంపూర్ణ కేవైసీ రికార్డులు ఉన్నవారు కంపెనీ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టీఏ) - కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ (చిరునామా: సుబ్రమణియన్ బిల్డింగ్, 1, క్లబ్ హౌస్ రోడ్, చెన్నై-600002) ఇ-మెయిల్: investors@cameoindia.com ను సంప్రదించవలసిందిగా అభ్యర్థించడమైనది.

మరిన్ని వివరాల కోసం మీరు కంపెనీని ఇ-మెయిల్ : **cs@sharatidustries.com**, మొబైల్ నంబర్: **889762878** ద్వారా సంప్రదించవచ్చును.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
సం/- ఎన్.గణేశన్
కంపెనీ సెక్రటరీ మరియు కాంప్లియన్స్ ఆఫీసర్
ఎం.నం.: ఎ8407

ప్రదేశం : నెల్లూరు
తేదీ : 19 సెప్టెంబరు, 2025

ఇసుక మాఫియాను అరికట్టాలి:సిపిఐ

విశాలాంధ్ర-ఆత్మకూరు :ఆత్మకూరు నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ ఇసుక మాఫియా ను అరికట్టాలని ఆత్మకూర్ సిపిఐ టౌన్ సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో పావని కి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు మాట్లాడుతూ ఆత్మకూర్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక మాఫియాని అరికట్టాలని,నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ల యజమానుల మీద క్రిమినల్ కేసులు నమోదుఎ చేయాలని, రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం చేసిన ఇసుక టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంవల్లన మృతి చెందిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఒకరికి నామమాత్రంగా ఐదు లక్షలు ప్రకటించి చేతులు దులుపు కున్నదని,కానీ చనిపోయిన ఒక్కొక్కరికి ఎక్స్ గ్రేషియా 25 లక్షల రూపాయలు పెంచుతూ నష్టపరిహారం గా ప్రకటించాలని అంతేకాక ప్రమాదం చేసిన డ్రైవర్ ను కఠినంగా శిక్షించి,అతను మీద క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన అన్నారు.యాజమాన్యాల టిప్పర్లకు సరైన పత్రాలు లేకుండా ,డ్రైవర్లకు లైసెన్సు లేకుండా నిబంధనలకు మించి అధికంగా ఇసుకను లోడ్ చేసి రోడ్లమీద తరలిస్తుండటం వల్లన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అధికారులు ఇకనైనా ఇసుక మాఫియాను ఆపి, రోడ్ల మీద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, సిపిఐ టౌన్ నాయకులు బెల్లంకొండ హజరత్తయ్య, కుమ్మరికుంట నాగేంద్ర, మాలకొండయ్య,ఎం రమణయ్య,ఎన్ కొండయ్య పాల్గొన్నారు.

గ్రామాలలో స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చినగోపవరం సచివాలయం, పెదగోపవరం గ్రామం నందు స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్. యం. విజయలక్ష్మి ఆధ్వర్యంలో 15 విభాగాల కౌంటర్లు ఏర్పాటు చేసి మహిళలందరికి అన్నిర కాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్వాడీల ద్వారా గర్భవతులు, బాలింతలకు, కౌమార బాలికలకు, వయోవృద్ధులకు పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఆరోగ్య విస్తరణాధికారి బి. బాలకొండయ్య, ఎమ్మెల్యే హెచ్ పి శ్రావణి, ఏఎన్ఎం యం రాజమ్మ, పీహెచ్ ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కుల్లూరులో స్వస్థనారి ససక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కలువాయి : కుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్థనారి ససక్త పరివార్ అభియాన్ కార్యక్రమము నిర్వహిందు ఈ కార్యక్ర మంలో ముఖ్యముగా మహిళలకు అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన రక్తపోటు, మధుమేహము, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించరు. మరియు కంటి పరీక్షలు, క్షయ వ్యాధి పరీక్షలు, బోదకాలు వ్యాధి పరీక్షలు, రక్తహీనత పరీక్షలు మరియు పీఎం జేఏవై రిజిస్ట్రేషన్ మొదలైన కార్యక్రమాలు నిర్వహించిరు.ఈ కార్యక్రమంలో కుల్లూరు సర్పంచ్ అంకయ్య , వైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ అన్వర్ బాష , ఎంపీహెచ్ఈఓ అలీం అహమ్మద్, అంగన్వాడీ సూప ర్వైజర్ రాజేశ్వరమ్మ ,ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం

విశాలాంధ్ర -రాపూరు : మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ స్వశక్త్ పరివాన్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని రాపూరు ప్రభుత్వ సామజిక కేంద్రం గైనకాలజిస్ట్ డాక్టర్ మమత తెలిపారు. శుక్రవారం నాడు రాపూరు ప్రభుత్వ సామజిక కేంద్ర నందు నిర్వహించిన స్వస్త్ నారీ స్వశక్త్ పరివాన్ కార్యక్రమం లో సుమారు 330 మంది మహిళలకు గర్భిణీ పరీక్షలు, ఎముకలు, పళ్ళు, చెవి, ముక్కు, గొంతు, నోరు, బిపి, షుగర్ మొదలకు పరీక్షలు చేసి, ఆరోగ్య సేవలు అందించారు. అలాగే అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ లో భాగంగా రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలన పై ప్రత్యేక అవగాహన కల్పించారు. అనంతరం ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు మమత, హరీష్, శ్రావణి, నజ్మ, ప్రసాద్, మాదవి, చక్రవర్తి, హరిలత, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర-కందుకూరు : పొగాకు బోర్డు కందుకూరు 1 పరిధిలోని పొన్నలూరు గ్రామంలో ప్రస్తుతం పొగాకు నర్సరీ చేపట్టబోయే నర్సరీ యాజమాన్యులకు ఎఫ్ సి వి పొగాకు నారుమళ్ళ పెంపకం నియంత్రణ పొగాకు రైతులకు పొగాకు నారు సాగు చేసే రైతులు, బోర్డు వద్దకు వచ్చి తమ పేరును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని 26వ పొగాకు బోర్డు వేలంకేంద్రం నిర్వహణాధికారి ఎం. కిరణ్ రిజిస్ట్రేషన్ చేయనివారు పై బోర్డు సిబ్బంది చట్టపరంగా చర్యలను తీసు కొంటామని తెలిపారు.పొగాకు బోర్డు ఎఫ్ సి వి పొగాకుకు దేశీయంగా విదేశాలలో గల గిరాకీని మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న నిల్వలను దృష్టిలో పెట్టుకుని, ఆంధ్రప్రదేశ్ లో 2025-26 పంట కాలమునకు 142 మిలియన్ కేజీల ఉత్పత్తికి అనుమతించామని చెప్పారు. గత సంవత్సరంలో అధిక పరిమాణంలో పండించిన పంట వలన రైతులు వేలం కేంద్రాలలో పొగాకు అమ్ముకొనుటకు ఎదురుకొనుచున్న ఇబ్బందులను దృష్టిలొ ఉంచుకొని, ఈ సంవత్సరం రైతులు పొగాకు బోర్డు నిర్ణయించిన పంట పరిమితిలోనే పొగాకు పండించవలసిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు., పొగాకు పంట నియంత్రణలో భాగంగా నర్సరీ దశ నుండి అన్ని నియమ నిబంధనలు అమలుపరచడానికి పొగాకు బోర్డు అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి ఏం.కిరణ్ , ఐ టి సి బయ్యర్ చంద్రారెడ్డి , జిపిఐబయ్యర్ రబ్బానీ , ఫీల్డ్ అసిస్టెంట్స్ సూర్య ప్రకాష్, ప్రత్యూష కమర్షియల్ పొగాకు నర్సరీలను సాగు చేసే రైతులకు పలు సూచనలను చేశారు.

పోషకాహార లోపాన్ని నిర్మూలించి

ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పోషకాహార లోపాన్ని నిర్మూలించి ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండేలా ప్రతి కుటుంబం సమతుల్య పోషకాహారం తీసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. శుక్రవారం కందుకూరు ప్రాజెక్ట్ పరిధిలోని వలేటివారిపాలెం మండలం జెడ్ ఉప్పలపాడు అంగన్వాడీ సెంటర్లో సీడీపీఓ కె ఉషారాణి సూచనల మేరకు సూపెర్వైజర్ సునీత అధ్యక్షతన 8 వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామం లోని పురుషులను భాగస్వామ్యం చేసి వారి చేత న్యూట్రిషన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ కాంప్లీమెంటరీ ఫీడింగ్, పోషకాహార లోపాన్ని నిర్మూలించి ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండేలా ప్రతి కుటుంబం సమతుల్య పోషకహారం తీసుకొని ఆరోగ్యకరమైన జీవన శై లిని అనుసరించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్ నుండి అందించే సేవలు, పౌష్టికాహారం లాభోక్తులు సరిగా సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సునీత, స్కూల్ టీచర్,అంగన్వాడీ కార్యకర్త జయలక్ష్మి, ఆయా కృష్ణవేణి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ రంగు పూయగల సమర్థులు వైసీపీ నేతలు

విశాలాంధ్ర-నెల్లూరు : బుచ్చి మండలం పోలినాయుడు చెరువు గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు ఫయాజ్ ఆద్వర్యంలో గ్రామం లో నెలకొన్న పరిస్థితులపై స్థానిక నాయకులు కార్యకర్తలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మేమెప్పటికీ ప్రశాంతి రెడ్డి వెంటనే నడుస్తాం ఎన్నికల్లో ఆమే గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డాం" అని బాధిత కుటుంబ సభ్యులతో స్పష్టం చేశారు.వైసీపీ నాయకులు గెలిచే అవకాశం లేక గిట్టని వారు కుట్రలు పన్ని, వైసీపీ పార్టీ పేరుతో హత్యా రాజకీయం ఆడారంటూ విమర్శలు కురిపించారు "బాధిత కుటుంబానికి న్యాయం చేసి నిల బడ్డది ప్రశాంతి రెడ్డే ఆమెకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాం" అని గ్రామస్తులు ఘాటుగా వ్యాఖ్యానించారు .కుట్రదారులే వైసీపీ నాయకులు అసలైన ముద్దాయిలు పార్టీ కార్యకర్తలే అంటూ సాక్ష్యా ధారాలతో ముందుకొచ్చారు.రాజకీయ ప్రయోజనాలకే ప్రాణాలు బలిగొడుతున్నారా..? అంటూ ప్రశ్నించారు. గ్రామాన్ని కుదిపేస్తున్న ఈ హత్యా రాజకీయాల వెనక అసలు సూత్రధారులు మీరు కారా అంటూ ప్రశ్నించారు.

స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర- బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయితీ చెంచులక్ష్మి పురంలోని సచివాలయం3 పరిధిలో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశుసంరక్షణ శాఖ ఆధ్వర్యంలో స్వస్త్ నారి శషక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు వైద్య శిబిరం నిర్వహించి నోటి క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ గుండె సంబంధిత వ్యాసులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతోపాటు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక కట్టేకాలు గర్భవతులు బాలింతలకు పౌష్టికాహార వినియోగంపై అవగాహన కలిగించారు. పై కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాలపాటి నాగేశ్వరరావు పిఏసిఎస్ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు డైరెక్టర్లు మాధవరావు, సుధ, కోవూరు పల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమావతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నజీమ్ మున్నీసా వైద్య సిబ్బంది అంగన్వాడి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వాలని సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ నాయకులు కలిసి ముత్తుకూరు తాసిల్దార్ స్వప్నకు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఏడాదిన్నర అయ్యిందని అర్హులైన ప్రతి ఒక్కరికి 18 అంకణాల ఇంటిని వేసిన స్థలాలు ఇస్తామని గత ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందని, అయితే నేటికీ ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికే అనేకమంది అర్హులైన వారు అధికారులకు ఇంటి ఎలివేషన్ స్థలాల కొరకు అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నేటికీ ఒక్కరికి కూడా ఇచ్చిన దాఖలాలు లేవని వెంటనే అధికారులు స్పందించి అర్హులైన వారందరికీ ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముజీబ్ భాష, నాయకులు ప్రవీణ్, సూర్యనారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో, ఆర్డీవోకు రైతులు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : నడికుడి శ్రీకాళహస్తి భూ సర్వే లోని అవకతవకలకు స్పందించిన రెవిన్యూ అధికారులకు ఆత్మకూరు రైతాంగం కృతజ్ఞతలు తెలిపినారు. ఐదు సంవత్సరాల క్రితం జరిగిన భూ సర్వేలో రైల్వే సంబంధించిన అధికారుల లిస్టు నందు జరిగిన తప్పిదాలకు గాను మేము ఇచ్చిన విన్నతి పత్రాలకు అధికారులు స్పందించి, మరలా ఇప్పుడు భూ రీసర్వే చేసినందుకు గాను మాకు చాలా సంతోషకరంగా ఉందని రైతులు అన్నారు.

రిలయన్స్ భూముల్లో

పరిశ్రమల ఏర్పాటుపై అసెంబ్లీలో సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రిలయన్స్ భూముల్లో పరిశ్రమల ఏర్పాటు ఎప్పుడని అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు అసెంబ్లీలో మంత్రి టీజీ భరత్ ప్రకటించిన విషయం తెలిసిందే. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతు ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలో రిలయన్స్ కంపెనీకి 2007లో ఎకరా రూ.7.50 లక్షల చొప్పున 2700 ఎకరాలు తీసుకున్నారు. 18 ఏళ్లు దాటుతున్నా ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదు. అసలు ఆ కంపెనీ పరిశ్రమలు పెట్టగలదా లేదాసాగు నీరు పుష్కలంగా అందుబాటులో ఉండే భూములను రైతులు 18 ఏళ్లుగా బీడుగా పెట్టుకున్నారు. కిసాన్ సెజ్ లో 2600, రిలయన్స్ కోసం తీసుకున్న 2700 ఎకరాల భూములు ఖాళీగా ఉన్నాయన్నారు. కృష్ణపట్నం సెజ్ కోసం రైతులకు ఎకరాకు రూ.4 లక్షలు, ప్రభుత్వ భూమికి రూ.1లక్ష చెల్లించి 6 వేల ఎకరాలకు పైగా సేకరించారు దశాబ్దాలుగా వేలాది ఎకరాల భూములు ఖాళీగా మిగిలిపోతున్నాయి. ఆ భూములు బీడుగా ఉండటంతో రైతు కూలీలకు కూడా ఉపాధి లేకుండా పోయింది. పరిశ్రమలు ఏర్పాటు చేయని భూములను వెనక్కు తీసుకుని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక బస్టాండ్ సెంటర్లో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల తెదేపా నాయకత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణా సంచాలు కాల్చి కేక్ కట్ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు కేక్ స్వీట్లను పంచిపెట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గోత్రనామాలతో ఆలయాలలో అర్చనలు చేశారు, దర్గాలో, చర్చలలో, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న బొజ్జ నరసింహులు సొసైటీ చైర్మన్ గడ్డం వెంకటేశ్వర్లు, సీతారాం పురం ఎక్స్ జెడ్పిటిసి కలివెళ్ల జ్యోతి నల్లిపోగు రాజా ఓబుల్ రెడ్డి నల్లిపోగు నరసింహ, జాఫర్ మొహిదీన్, బొజ్జ శ్రీనివాసులు, ఏడుకొండలు, షర్ఫుద్దీన్ ,రావులపల్లి వెంకట నరసయ్య, నాగయ్య, ఉప్పుటూరి పెద్ద వెంకటయ్య, ఎల్ఐసి కృష్ణారెడ్డి ,సుబ్బారెడ్డి, గాజులు బాబు, మట్లలక్ష్మయ్య , సందాని పెంచ్యాల, మాధవ, కాంసా కేశవ నారాయణ, ఆవల మధు, మద్దిశెట్టి వెంకటేశ్వర్లు, రామ్మోహన్,శివకృష్ణ ,కేసయ్య ,జనసేన నాయకులు అల్లూరి రవీంద్ర బిజెపి నాయకులు నారాయణరెడ్డి మన్నేటి శ్రీనివాసులురెడ్డి శ్రీహరి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభించిన అధికారులు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోనిర్వహించే క్రీడాపోటిలను మండల ఎస్. జి.ఎఫ్ కో ఆర్డినేటర్ కత్తి ఇజక్ ఆధ్వర్యంలో వలేటివారి పాలెం ప్రభుత్వఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో ఆటల పోటీలు.. క్రీడాకారుల ఎంపికను నేడు 10గంటలకు మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ 1 పి. మాల్యాద్రి రెడ్డి, ఎంఈఓ 2 మల్లికార్జున, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వి ఎస్ పి కమల్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వలేటివారిపాలెం మండల స్థాయి క్రీడాకారులు వివిధ క్రీడాంశాలలో ప్రారంభించిన క్రీడల్లో అండర్ – 14, అండర్ – 17 బాల బాలికలు మరియు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్,షటిల్ బ్యాడ్మింటన్, చెస్ క్రీడాంశాలలో విద్యార్దినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలకు మండలంలోని వలేటివారిపాలెం ఉన్నత పాఠశాల, నలదలపూరు ఉన్నత పాఠశాల, పోకూరు ఉన్నత పాఠశాల, చుండి ఆదర్శపాఠశాల,కేజీబీవీ పాఠశాల నుండి దాదాపు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు డివిజన్ స్థాయి లో జరిగే పోటీల్లో కి ఎంపిక చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కో ఆర్డినేటర్ కత్తి ఇజక్, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వంకాయలపాటి జయానందరావు, సాలె వెంకటేశ్వర్లు, మందల మల్లికార్జున, రావినూతల సునీత మరియు పాఠశాల ఉపాధ్యాయులు వి పేదయ్య, ఎం కోటేశ్వరరావు,వైసీ బ్రహ్మయ్య, ఐ శ్రీనివాసరావు,జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల రాకతో పెరగనున్న ఉపాధి అవకాశాలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : కందుకూరు డివిజన్ గుడ్లూరు మండలం చేవూరు గ్రామం కొత్త పారిశ్రామిక విప్లవానికి సాక్ష్యంగా మారబోతోంది. ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం వేగవంతంగా భూసేకరణ చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం 15,090 ఎకరాలు అవసరం కాగా, ఇప్పటివరకు 1,875 ఎకరాల భూసేకరణ పూర్తై పరిశ్రమల కోసం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగి స్తామని ఆయన స్పష్టం చేశారు.పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు:ఈ హబ్‌లో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రధాన పరిశ్రమలు స్థాపనకు సిద్ధమవుతున్నాయి. వీటి ద్వారా ప్రత్యక్షంగా వేలాది ఉద్యోగాలు స్థానిక యువతకు లభించను న్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం గుడ్లూరు మండలానికి మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుంది.

భూములు కోల్పోయిన వారికి భరోసా:

పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది. సంతృప్తికరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోంది.

ప్రాంతీయ అభివృద్ధికి నాంది:

ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌళిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు కలవు. చేవూరు గ్రామంలో ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాదికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు, ఉపాధి అవకా శాల ను కల్పించడం ద్వారా ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోంది.

రీ సర్వేకి రైతులు సహకరించాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: గ్రామాలలో జరిగే భూముల రీ సర్వే కార్యక్రమానికి రైతులు సహకరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ తాసి ల్దార్ జషీర్ రైతులను కోరారు. శుక్రవారం ముత్తుకూరు పంచాయతీ కార్యాల యంలో ముత్తుకూరు సాగునీటి సంఘం అధ్యక్షులు కాగుటూరు రవీందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో రీ సర్వే చేయకుండా నిలిచిపోయిన గ్రామాలలో ప్రస్తుతం రీ సర్వే ప్రారంభిస్తున్నామని అందుకు రైతులు సహకరించాలని అధికారులు కోరారు. అలాగే రి సర్వే జరిగే సర్వే నంబర్ల పరిధిలోని రైతులకు ముందుగా తెలియజేయడం జరుగుతుందని రైతులు తమ భూముల వద్దకు వచ్చేటప్పుడు తమ వద్ద ఉన్న ఆధార పత్రాలను తీసుకొని రావాలని వారు కోరారు. అలాగే ఈ రీ సర్వే వల్ల భూముల హద్దులు పటిష్టంగా రికార్డుల్లో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. అదిరా తన టెక్నాలజీతో ఈ సర్వే చేస్తున్నందున ఎలాంటి తప్పులు జరిగే అవకాశం ఉండదని అధికారులు తెలిపారు. దీనికి స్పందించిన రైతులు కొందరు భూములు కాగితాలలో ఎక్కువగా ఉన్న తక్కువ చూపిస్తున్నాయని, అలాగే విస్తీర్ణం విస్తీర్ణం ఎక్కువగా ఉన్న కాగితాలలో తక్కువ చూపిస్తున్నాయని వీటిని మీరు సవరించగలరా అని రైతులు ఎదుర్ ప్రశ్న వేశారు. సాధ్యమైనంతవరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికా రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సుంకర శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌సి అమలుపై రైల్వే మజ్దూర్ యూనియన్ నిరసన

విశాలాంధ్ర-బిట్రగుంట: ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్ మరియు దక్షిణమధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ కేంద్ర కమిటీపిలుపుమేరకు శుక్రవావరం బిట్రగుంట శాఖ మజ్దూర్ యూనియన్ చైర్మన్ మద్దిబోయిన శేఖర్ ఆధ్వర్యంలో 8.వ పి.ఆర్.సి అమలుపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే కార్మికుల జీతభత్యాల క్రమబద్ధీకరణకు 8.వ పేరివిజన్ కమిషన్ చైర్మన్, సభ్యులను వెంటనే ఏర్పాటుచేసి జనవరి 2026 నుండి పి.ఆర్.సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు సిహెచ్.వెంకటేశ్వర్లు, పి.ఆర్. బాబు, ఆర్.వి. నరసయ్య, వి.ఎస్. బాబు, టి.రాజేష్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు ఎస్. సీనయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను

తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కిసాన్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ ప్రాంతంలో శుక్రవారం డ్రైడే సందర్భంగా నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వి.సుజాత జిల్లా మలేరియా అధికారిణి ఈ హుసేనమ్మ మలేరియా కేసు నమోదైన రాజీవ్ నగర్ కాలనీ ప్రాంతంలో ఇండోర్ రెసి డ్యూయల్ స్ప్రే ,యాంటీ లార్వల్ ఆపరేషన్స్, ఇండోర్ స్పేస్ స్ప్రే ,ఫీవర్ సర్వే, పిడిపి వర్క్ మొదలు మలేరియా నివారణ కార్యక్రమాలను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. శుక్రవారం డ్రై డే అవశ్యకత వెక్టార్ కంట్రోల్ మరియు హైజీన్ ఆప్లో కొత్త ఇష్యూ ప్రతివారంలో సోమ లేదా మంగళ వారాలలో రైజ్ చేయాలని తెలియజేశారు . అనంతరం జిల్లా మలేరియా అధికారిణి మాట్లాడుతూ వర్షములు పడినపుడు నీటి నిల్వలు ఎక్కువగా వృద్ధి పొందుట తద్వారా దోమల వృద్ధి చెందుతూ జ్వరాలు పెరిగే అవకాశం ఉన్నందున నీటి నిల్వలను తొలగించి లార్వా సర్వే ఖచ్చితంగా నాణ్యతతో చేయాలని తెలియజేశారు.మలేరియా డెంగ్యూ చికెన్ గునియా బోధకాలు వ్యాధుల లక్షణాలు గురించి నివారణ మార్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు . ప్రతి ఏఎన్ఎం ఆశాలు క్షేత్రస్థాయి పర్యటనలు చేయునప్పుడు జ్వరం కేసులను ముందస్తుగా గుర్తించి పై అధికారులకు తెలియజేసి అక్కడ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, తగు నివారణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారుఈ కార్యక్రమములో కిసాన్ నగర్ వైద్యాధికారి జి సునీల్ బాబు గారు సహాయ మలేరియా అధికారి వి నాగార్జున రావు ఎస్ యు ఓ యు ఎల్ బి ఈ సాంసన్ బాబు , మలేరియా కార్యాలయ సూపర్వైజర్ యు శ్రీధర్ ఆరోగ్య సహాయకులు నందకుమార్ ఆరోగ్య సహాయకులు సంజీవులు, గురవయ్య ఏఎన్ఎం భారత ఆశాలు తదితరులు పాల్గొన్నారు.